## క్లుప్తంగా

### కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

ఓదెల: మండలంలోని కొలనూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే విజయరమణరావుకు మహిళలు కె.రజిత, కె.వనిత, టి.స్వప్న, ఎం.సుమలత శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మార్కెట్లో ధాన్యం ఆరబెట్టడానికి సీసీ ఫ్లోరింగ్, విద్యుత్ సౌకర్యంతో పాటు మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని విన్నవించారు. మార్కెట్ చుట్టూ కాంపౌండ్ నిర్మించాలని కోరారు. స్వశక్తి మహిళా సంఘం నాయకురాలు రాజకుమారి, మహిళలు పాల్గొన్నారు.

### నిధులు మంజూరు చేయండి

ఓదెల: మండలంలోని బాయమ్మపల్లెలో ఆరె కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సంఘం నాయకులు గిరాం సాంబమూర్తి ఎమ్మెల్యే విజయరమణారావును కోరారు. శుక్రవారం మండలంలోని కొలనూర్‌కు వచ్చిన ఎమ్మెల్యేకు ఆయన వినతిపత్రం అందజేశారు.

### పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దు



సెగ్రిగేషన్ షెడ్డు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సతీశ్

రామగిరి: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామని మంథని డీఎల్‌పీవో సతీశ్ అన్నారు. మండలంలోని కల్వచర్ల గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్, నర్సరీల నిర్వహణ, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలను ఆయన పరిశీలించారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి నవంబర్ నెలఖారులోగా ఇంటి పన్ను వందశాతం వసూలు చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

### అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ




దుస్తులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రామగుండం: లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని తబితా ఆశ్రమంలోని చిన్నారులకు దీపావళి పండుగను పురస్కరించుకొని రూ.25వేల విలువ గల దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నార్ల ప్రసాద్, కార్యదర్శి మామిడిపల్లి శ్రీధర్, కోశాధికారి కోదాటి ప్రవీణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి జయప్రకాశ్‌చౌడ, శేగంటి నరేశ్, నర్నేని రంగారావు, అజీమ్, నలుమాసు మల్లికార్జున్, రమణారావు, కట్కూరి ప్రవీణ్, కొల్లూరు విజేందర్, కొలిపాక సతీశ్, రాజశేఖర్, సురేశ్‌పటేల్ పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలను చదును చేయాలి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నందున శుక్రవారం ఎంపీడీవో ఎంఏ.అలీం కేంద్రాల స్థలాలను పరిశీలించారు. పిచ్చిమొక్కలు తొలగించి కేంద్రాలను చదును చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆకెనపల్లి గ్రామ శివారులోని ప్రధాన రహదారికి ఇరువైపులా నాటిన ఎవెన్యూ ప్లాంటేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. కార్యదర్శులు, ఈజీఎస్ ఏపీవో రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

### గాయత్రీలో ఆర్ట్ ఎగ్జిబిషన్



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ చిత్ర కళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో పాఠశాల విద్యార్థులు స్వయంగా గీసిన పలురకాల డ్రాయింగ్స్, పెయింటింగ్స్, దేవతామూర్తుల చిత్రాలు, సైన్స్ సంబంధిత చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మూగజీవాలకు రక్షణ టీకా

- చికిత్స కంటే వ్యాధి నివారణే మేలంటున్న అధికారులు
- ఈనెల 15 నుంచి నవంబర్ 14 వరకు పశువులకు గాలికుంటు నివారణ టీకా



ఎలిగేడులో పశువులకు గాలికుంటు నివారణ టీకా వేస్తున్న పశువైద్యాధికారులు

ఎలిగేడు: పశువులకు సోకే సీజనల్ వ్యాధులపై పాడి రైతులు జాగ్రత్తలు వహించాల్సి ఉంది. పశువులకు వేసవికాలం, చలికాలాల్లో సీజనల్ వ్యాధులు సోకుతుంటాయి. వ్యాధి సోకిన తర్వాత చికిత్స కంటే వ్యాధి నివారణే ముఖ్యమని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు. పశువులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ నిర్వహిస్తున్నారు.

**రెండో విడతగా..**

ప్రస్తుతం పశువులకు గాలికుంటు వ్యాధి సోకేకాలం కావడంతో పాడి రైతులు జాగ్రత్తలు పాటించాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు. గాలికుంటు వ్యాధి సోకడంతో పశువులు అర్ధంతరంగా మృతిచెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ జీవించినా.. పశువుల్లో ఉత్పాదకశక్తి సామర్థ్యం కుంటుపడుతుంది. వ్యాధుల నివారణకు మండల పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈ ఏడాది మార్చిలో గాలికుంటు నివారణ టీకా వేయగా రెండో విడతగా ఈనెల 15నుంచి నవంబర్ 14వరకు వ్యాధి నివారణ కోసం ప్రణాళిక ప్రకారం పశువులకు టీకా వేస్తున్నారు. మండలంలో 7244 పశువులు ఉండగా అందులో 4042 గేదెలు(బర్రెలు), 3202 ఆవులు, ఎద్దులు ఉన్నాయి. వ్యాధి నివారణకు ప్రతీ ఆరునెలలకు ఒకసారి టీకా తప్పకుండా వేయించాలని రైతులకు సూచిస్తున్నారు.

**వ్యాధి లక్షణాలు..**

ఈవ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి ఆకస్మికంగా తగ్గుతుంది. పశువులకు నాలుక, పళ్ల చిగుళ్ల లోపలి ప్రాంతాల్లో బొబ్బలు ఏర్పడి 24గంటల్లో పగిలిపోతాయనీ, కాళ్ల డెక్కల మధ్యన పుండ్లు ఏర్పడతాయనీ అధికారులు పేర్కొంటున్నారు. ఫలితంగా పశువులు నొప్పితో మేత సగం తీసుకోవడం కష్టతరంగా మారుతుంది. వ్యాధిసోకిన పశువులకు చికిత్స సైతం అధిక ఖర్చుతో కూడుకుని ఉంటుంది. అందుకు వ్యాధి నివారణపై శ్రద్ధ తీసుకోవాలి. ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. పశువులకు నివారణ టీకాలు వేయిస్తే వ్యాధి నుంచి కాపాడుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. మండల రైతులు తగిన జాగ్రత్తలు పాటించి పాడి, పశు సంపద పెంపొందించుకోవాలని సూచిస్తున్నారు.

### టీకా తప్పక వేయించాలి



గ్రామాల్లో పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా తప్పక వేయించాలి. టీకా వేయించడంతో వ్యాధి నుంచి కాపాడుకోవచ్చు. గ్రామాల్లో నిర్వహిస్తున్న వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. పాడిపశువులను కాపాడేందుకు జాగ్రత్తలు పాటించాలి.

– ఝాన్సీ, మండల పశువైద్యాధికారి, ఎలిగేడు

## రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు



ధాన్యం తూకం వేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

పాలకుర్తి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కోతల పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, నిర్వాహకులపై కఠిన చర్యలుంటాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ హెచ్చరించారు. మండల పరిధిలోని జయ్యారం, పుట్నూర్ గ్రామాల్లో మేడిపల్లి సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులు మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. మండల తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో శశికళ, మేడిపల్లి, కన్నాల సింగిల్‌విండో చైర్మన్లు మామిడాల ప్రభాకర్, బయ్యపు మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్, మండల వ్యవసాయాధికారి ప్రమోద్‌కుమార్, మాజీ ఎంపీపీ గంగాధర రమేశ్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు సూర సమ్మయ్య, పాత రవీందర్, పార్టీ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, నాయకులు తోట ప్రశాంత్, వైద్య నరేశ్, నార సత్తయ్య, కొప్పు ప్రసాద్, భూంరెడ్డి, మాదాసు శ్రావణ్, గాలిపెల్లి తిరుపతి, పర్వేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పరామర్శ**

మండలంలోని పుట్నూర్ గ్రామానికి చెందిన వర్మని వెంకటనర్సమ్మ కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దంపతులు పరామర్శించారు. ఇటీవల నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. కాగా వారి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్, నాయకులు నార సత్తయ్య, గాలిపెల్లి తిరుపతి, నెలకంటి రాము, నరేశ్, మాదాసు శ్రావణ్ ఉన్నారు.

## శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించం



మాట్లాడుతున్న సూర సమ్మయ్య

పాలకుర్తి: అభివృద్ధికి మారుపేరైన మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య అన్నారు. బసంత్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు 30ఏళ్లుగా రాజకీయంగా ఎలాంటి అవినీతి మచ్చలేకుండా కేవలం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయి మాజీ జెడ్పీచైర్మన్ పుట్ట మధుకర్‌కు లేదన్నారు. పుట్ట మధుకర్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. నాయకులు సంతారి లాల్‌సింగ్, బాలగోని కుమార్‌గౌడ్, బదావత్ శంకర్, దండుగుల శ్రీకాంత్, బడుగు మహేందర్, బొల్లు శేఖర్, రాజు, అజయ్, దండుగుల సది, కుమార్ పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదుపై సమీక్ష



సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు

గోదావరిఖని: బీజేపీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం శుక్రవారం స్థానిక మార్కండేయకాలనీలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాలో 38వేల సభ్యత్వాలు పూర్తికాగా, రామగుండం నియోజకవర్గంలో 13వేల సభ్యత్వాలు నమోదయ్యాయని పేర్కొన్నారు. మరో మూడు రోజుల సమయం ఉన్న నేపథ్యంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాలు మరింత పెంచాలని సూచించారు. పార్టీ నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి, జిల్లా సభ్యత్వ ఇన్‌చార్జి ఆరుముళ్ల పోచం, నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, జిల్లా సభ్యత్వ కన్వీనర్ క్యాతం వెంకటరమణ, మండల అధ్యక్షుడు కోడూరు రమేశ్, గోపగాని నవీన్‌గౌడ్, మహావాది రామన్న, లక్ష్మీనరసయ్య, గుండబోయిన లక్ష్మణ్‌యాదవ్, అందె రాజకుమార్, దండు పవన్, జనగామ సాగర్, జక్కుల పద్మ, అపర్ణ, గంధం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**మంథనిలో పార్టీ సభ్యత్వ నమోదు**

మంథని: మంథనిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి స్థానిక కూరగాయల మార్కెట్ ఏరియాలో సభ్యత్వాలు సేకరించారు. అంతకుముందు కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై సమీక్ష నిర్వహించారు. నాయకులు కొండపాక సత్యప్రకాశ్, బోగోజు శ్రీనివాస్, బోయిని నారాయణ, మల్క మోహన్, మచ్చగిరి రాము, సంతోష్ ఉన్నారు.

### ఆర్జీ–1, 2 ఏరియా కల్చరల్ పోటీలు



గోదావరిఖని: ఆర్జీ–1, 2 ఏరియా కల్చరల్ పోటీలు శుక్రవారం ఆర్జీ–2 ఏరియా సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలకు చెందిన కార్మికులు కళా ప్రదర్శన నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సింగరేణి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.

## సంక్షిప్త వార్తలు

**• ఓదెలలో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం**

ఓదెల: ఓదెల గ్రామంలో రోడ్లవెడల్పు కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఓదెలలోని మడక రోడ్డునుంచి గ్రామంలోని ప్రధానరోడ్ల వెంట ఇళ్లు, షాపులను కూల్చివేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్లు వెడల్పు చేయాలని సంబంధిత శాఖాధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధుల సమక్షంలో తీర్మానం చేశారు. ప్రస్తుతం రోడ్డుకు ఆనుకొని ఉన్న షాపులతో పాటు ఇళ్లను తొలగించారు. దీపావళి తర్వాత మిగతా కార్యక్రమం ఉంటుందని జీపీ సిబ్బంది తెలిపారు.

**• పట్టుబడిన వాహనాల వేలం**

మంథని: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు 29న వేలం వేయనున్నట్లు మంథని ఎక్సైజ్ సీఐ రాకేశ్ తెలిపారు. మంథనిలోని ఎక్సైజ్‌స్టేషన్‌లో బైకుల వేలంలో ఆసక్తి గల వారు పాల్గొనాలని కోరారు.

**• నిరుపేదకు ఆర్థికసాయం**

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన నిరుపేద బొమ్మెనవేని రాజు అనారోగ్యంతో కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రాజు కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న కొలుముల ఫౌండేషన్ చైర్మన్ ఎస్ఆర్‌వి కెనడాలో ఉన్న కొలుముల దామోదర్‌యాదవ్ స్పందించారు. అతని మిత్రుడు తీగెల అశోక్‌గౌడ్ ద్వారా రూ.5వేలు రాజు భార్యకు ఆసుపత్రిలో అందజేశారు.

**• ఏఎంసీ చైర్మన్‌కు శుభాకాంక్షలు**

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రకాశ్‌రావు ఎన్నిక కాగా శుక్రవారం గర్రెపల్లికి చెందిన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాజ్‌కుమార్, వెంకటరమణ, సత్యానారాయణ, జానీ ఉన్నారు.

**• ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ**

పెద్దపల్లిరూరల్: పట్టణంలో శుక్రవారం ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రభుత్వాసుపత్రి నుంచి ప్రగతినగర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఐసీటీసీ కౌన్సిలర్ శంకర్, ప్రిన్సిపాల్ షాబుద్దిన్, అనిల్, సదన్‌కుమార్, విజయ్, ప్రభాకర్, నరేందర్ ఉన్నారు.

**• ఉపాధిహామీ పథకం వినియోగించుకోండి**

యైటింక్లయిన్‌కాలనీ: గ్రామాల్లో జాబ్‌కార్డు ఉన్న ప్రతీఒక్కరు ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామగిరి ఎంపీడీవో శైలజారాణి కోరారు. రామగిరి మండలం చందనాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఉపాధి పనుల్లో భాగంగా పంచాయతీ పరిధిలోని చెరువులు, కుంటల్లో, మైనర్ కాలువల్లో పూడిక తీయడంతో పాటు ఇళ్లలో ఇంకుడుగుంతల నిర్మాణం తదితర పనులు చేపట్టాలని సూచించారు. ఈసీ లక్ష్మణ్, టీఏ అఖిల, కార్యదర్శి జహంగీర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**• అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు అందజేత**

పాలకుర్తి: మండల పరిధిలోని జయ్యారం అంగన్‌వాడీ కేంద్రానికి క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ్ కూటా లిమిటెడ్(సీఏజీఎల్) బ్యాంక్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కుర్చీలు అందజేశారు. 20కుర్చీలు, కేంద్రం సిబ్బందికి 4కుర్చీలతో పాటు రెండు కార్పెట్‌లు అందజేసినట్లు బ్యాంక్ అధికారి సంతోష్ దుర్గే తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. డీడబ్ల్యూవో వేణుగోపాలరావు, రామగుండం సీడీపీవో అలేఖ్యపటేల్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సువర్ణ, విజయ పాల్గొన్నారు.

**• మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక**

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని కూనారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం జరిగాయి. అధ్యక్షుడిగా పెండెం రాజేశం, ఉపాధ్యక్షుడిగా జంగిటి శంకరయ్య, కార్యదర్శిగా జంగిటి సదానందం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎలవేన స్వామి, కంకణాల నర్సయ్య, జంగిటి సదయ్య, పిట్టల సదానందం, ముడుసు రాజు, సుంచు రమేశ్ ఎన్నికయ్యారు.

ఏఎంసీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

**• ధూళికట్టలో గ్రామసభ**

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట జీపీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో, గ్రామ ప్రత్యేక అధికారి భాస్కర్‌రావు, జీపీ కార్యదర్శి పున్నమయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఏపీవో సదానందం, మాజీ సర్పంచ్‌లు బాలుసాని పర్శ రాములుగౌడ్, గొల్లె కావేరి, మాజీ ఎంపీటీసీలు మారం కొమురయ్య, గొల్లె భూమేశ్ పాల్గొన్నారు.

**• 108తో అనుసంధానం చేయండి**

యైటింక్లయిన్‌కాలనీ: నేత్రాలను సేకరించడానికి సదాశయ ఫౌండేషన్ చేసే కార్యక్రమాలను 108తో అనుసంధానం చేయాలని శుక్రవారం సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. సదాశయ ఫౌండేషన్ ద్వారా అనేక మందితో నేత్రదానాలు చేయిస్తున్నట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సీఎంకు లెటర్ పంపించినట్లు ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి తెలిపారు. కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**• మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి**

జూలపల్లి: జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 3న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని మున్నూరుకాపు సంక్షేమ సంఘం నాయకులు బండి సంజీవ్ కోరారు. మండల కేంద్రంలోని సంఘం కమ్యూనిటీ భవనం వద్ద సభ్యులతో కలిసి శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు.

**• అయోడిన్ లోపంపై అవగాహన**

జూలపల్లి: మండలంలోని తెలుకుంట కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రపంచ అయోడిన్ లోప నివారణ దినోత్సవంపై మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంపత్‌రెడ్డి అవగాహన కల్పించారు.

## సింగరేణి వార్తలు

### ఆర్జీ–1 ఏరియాలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1లో ఈనెల 24న అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం లలిత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 16,500 టన్నుల లక్ష్యానికి గాను 24,716 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వెల్లడించారు. రోజువారీగా మూడురేక్‌ల బొగ్గును రైల్వేద్వారా రవాణా చేయగా, రెండు రేక్‌లు అదనంగా పంపించినట్లు తెలిపారు. అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సహకరించిన కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులకు జీఎం అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి వార్షిక లక్ష్యాల సాధనలో అగ్రగామిగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు.

### ఉచిత శిక్షణ తరగతులు వినియోగించుకోవాలి



తరగతులు ప్రారంభిస్తున్న సేవాసమితి అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి, విజయలక్ష్మి

రామగిరి: సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–3 ఏరియా సేవాసమితి అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి అన్నారు. సెంటినరీకాలనీలోని సేవాభవన్‌లో శుక్రవారం టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, బ్యూటీషియన్ విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సేవా అధ్యక్షురాలు కొప్పుల విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవాసమితి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆకాంక్షించారు. పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీపీఎం గుర్రం శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారి పి.రాజేశం, సేవా కార్యదర్శి మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, సేవాసమితి సమన్వయకర్త బి.రాయమల్లు పాల్గొన్నారు.

### సీఎంపీఎఫ్‌లో కుంభకోణంపై విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

రామగిరి: కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్(సీఎంపీఎఫ్)లో జరిగిన కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించి బాధ్యులైన వారిని శిక్షించాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్జీ–3 డివిజన్‌లోని ఓసీపీ–2లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సీఎంపీఎఫ్‌లో సుమారు రూ.వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. దీనికి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాని ఆయన కోరారు. దుర్వినియోగమైన సొమ్మును రికవరీ చేసి సీఎంపీఎఫ్ ట్రస్ట్‌లో జమచేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టరైజేషన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల వైఖరిని కార్మికులు ప్రశ్నించాలని కోరారు. సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు నిర్మించి, అధునాతనమైన పరికరాలను ఏర్పాటు చేసి నిపుణులైన వైద్యులను నియమించాలన్నారు. బ్రాండెడ్ కంపెనీల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల డిమాండ్లను నేరవేర్చాలని, లేని పక్షంలో బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సారంగ పాణి, ఏరియా ఉపాధ్యక్షుడు ఆర్కాల ప్రసాద్, కార్యదర్శి రౌతు రమేశ్, నాయకులు గోగుల విద్యాసాగర్, స్వామి, శ్రీనివాస్, జానీమియా పాల్గొన్నారు.

## ముగిసిన గురుకుల విద్యాలయాల క్రీడాపోటీలు



విజేతలతో ప్రధానోపాధ్యాయులు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని భూపతిపూర్ మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా గురుకుల విద్యాలయాల క్రీడాపోటీలు శుక్రవారం ముగిశాయి. పోటీల్లో 17జట్లు పాల్గొన్నాయి. ఖోఖోలో ప్రథమ(కొత్తపల్లి), రన్నర్‌గా(సైదాపూర్), కబడ్డీలో ప్రథమ(సిరిసిల్ల), రన్నర్‌గా(వీణవంక), వాలీబాల్‌లో ప్రథమ(స్తంభంపల్లి), రన్నర్‌గా గంగాధర నిలిచాయి. అదేవిధంగా లాంగ్‌జంప్‌లో ప్రథమ ఎస్.సాయిచరణ్(సైదాపూర్), రన్నర్‌గా కౌశిక్(వీణవంక), ఓవరాల్ చాంపియన్‌గా ప్రథమ (సిరిసిల్ల), ద్వితీయ(సైదాపూర్), ఓవరాల్ (వ్యక్తిగత)చాంపియన్‌లో ప్రథమ(సైదాపూర్), ద్వితీయ(సైదాపూర్) నిలిచాయి. అతిథులు బహుమతి అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రాజేశం, గిరిజ, వెంకటరమణారెడ్డి, రజిత, శిరీష పాల్గొన్నారు.

### డబుల్‌రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుపై ర్యాలీ

ఎలిగేడు: మండలంలోని రాములపల్లి (ర్యాకల్‌దేవుపల్లి) నాగలింగేశ్వరాలయం నుంచి ముప్పిరితోట మీదుగా ధూళికట్ట వరకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి రూ.12కోట్ల నిధులు ఎమ్మెల్యే విజయరమణారావు మంజూరు చేయించారు. దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండలంలోని ముప్పిరితోటలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యేకు, కృతజ్ఞతగా ర్యాలీ నిర్వహించారు.

**తాగునీటి సమస్య పరిష్కరించండి**

రామగిరి: మండలంలోని పన్నూర్ పంచాయతీ పరిధిలోని సెంటినరీకాలనీలో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్‌రావుకు మాజీ సర్పంచ్ అల్లం పద్మ వినతిపత్రం అందజేశారు. సెంటనరీకాలనీలో రెండు, మూడురోజులకు ఒకసారి పంపులు వస్తున్నాయని, కొద్దిసేపు నీరు రావడంతో సరిపోక కార్మిక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. క్వార్టర్లలో నూతన పంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్‌టీటూ క్వార్టర్లకు పెయింటింగ్ వేయించాలని కోరారు. జీఎం సానుకులంగా స్పందించారని మాజీ సర్పంచ్ పద్మ తెలిపారు.

**నవంబర్ 3న చలో హైదరాబాద్**

పెద్దపల్లిరూరల్: హైదరాబాద్‌లో ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం నవంబర్ 3న నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ తెలిపారు. పెద్దపల్లిలో శుక్రవారం నాయకులతో కలిసి సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కన్వీనర్ కనకం గణేశ్, కోకన్వీనర్ న్యాతరి శ్రీనివాస్, నాయకులు శంకరయ్య, ఆవునూరి సతీశ్, మంతెన రమేశ్, రాజు, ప్రవీణ్, అవినాష్, నగేష్, విక్రమ్, రేవంత్, ముకేష్, ఆంజనేయులు ఉన్నారు.

**పశుగణన పోస్టర్ ఆవిష్కరణ**

ఎలిగేడు: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి ప్రారంభ కానున్న 21వ అఖిల పశుగణన పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరిచారు. పశువైద్యాధికారి ఝాన్సీ, గోపాలమిత్ర సమ్మయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లిరూరల్: మీసేవ నిర్వాహకుల సమస్యలపై చర్చించేందుకు నవంబర్ 4న హైదరాబాద్‌లో జరిగే సమావేశానికి జిల్లా నుంచి మీసేవ ఆపరేటర్లు తరలిరావాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నగునూరి శ్రీనివాస్ కోరారు. పెద్దపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులతో కలిసి చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజకుమార్, మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, సొల్లూరి రాజేందర్, నాగుల మల్లేశ్, బంక భూమేశ్, తిరుపతి, సత్యనారాయణ, అజయ్, రామగిరి రాజు, రామకృష్ణ, మొబీన్, ఖలీల్, ఖదీర్, నవీన్, సురేశ్, మహేందర్ పాల్గొన్నారు.

**తహసీల్దార్ ఎదుట బైండోవర్**

మంథని: మండలంలోని రాచర్ల రమేశ్, వేముల మహేశ్, బీమినేని రాజేశ్, సమ్మయ్య, రాజ్‌కుమార్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. గతంలో పీడీఎస్ రైస్ కొని అక్రమంగా తరలించారని, మళ్లీ తరలించకుండా ముందస్తుగా బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.